# ఎంత నాటకం!

దృశ్యనాటిక

అవసరాల రామకృష్ణారావు

**ఇందులో పాత్రలు**

రాధ, రాముడు,

రామం, రాజు, తాతయ్య,

డాక్టరు.

[ ఏకాంగన గల ఏకాంకిక ]

ఈ నాటిక ప్రదర్శనకు రచయితకు వ్రాసి అనుమతి పొందవచ్చును.

[తెర ఎత్తేసరికి - ఒకవైపు ము కి - ఆ జాగా ప్రేక్షకులికి కనిపిస్తూ ఉండాలిగాని, నటులెవరూ ఆ ప్రదేశం ఉపయోగించరు. అక్కడ ఒక కి కుర్చీ. అందులో అచేతనంగా పడివున్న ఒక ముసలాయన శరీరం. ఇంచు మించు స్టేజికి మధ్యకి ఒక కుర్చీ ద ఒక అమ్మాయి అతి దుఃఖపూరితమైన మొహంతో గెడ్డం కింద చెయ్యి పెట్టుకుని ఉంటుంది. ఆమెకి ఒక పక్క బంట్రోతు రాముడు నిలబడి ఉంటాడు. ఇంకో రెండు కుర్చీలూ, ఒక టేబిలూ స్టేజిమీద అవసరమైన జ గాల్లో అమర్చబడి ఉంటాయి.]

**రాధ** : ఇంత తొందర్లో తాతయ్య చనిపో దనుకోలేదు. ఎంత అన్యాయం జరిగిపోయిందిరా రాము !

**రాముడు** : ఎవరికి రాధమ్మ తల్లీ ?

**రాధ** : ఇంత కష్టంలో నే ఉంటే, ఇదా వ్వు అడగవలసిన మాటా ?

**రాము** : నే నడిగిన దాంట్లో పొరపాటేముంది తల్లీ ? గుండె జబ్బు బాధ భరించలేక ఎప్పుడు చస్తా అని అయ్యగారు చూసేవారు. ఆస్తి ఎప్పుడు చేతి స్తుందా అని మీరు చూసేవారు. అన్నీ సవ్యంగా జరిగే . ఇక అన్యాయం ఏముంది ?

**రాధ** : నోరు ముయ్యి. పెళ్ళి చేసుకుంటేగా ఆస్తి రాసివ్వనని తాతయ్య మొండిపట్టు పడితే కొ ౦ విసుక్కున్నానేమో....అంతేగాని, తాతయ్య పోతే నాకు మరెవరున్నారని !

**రాము** : నిండుగా ఉన్న యినప్పెట్టి ఉంది. గలగల లాడుతూ పెద్ద తాళాల గుత్తిఉంది. తీసుకోడానికి పర్మిషను కూడా లభించబోతోంది. ఇంకేం కావాలి రాధమ్మ తల్లీ ! సిరిగల తల్లికి శ్రీరామరక్ష. లక్ష్మీదేవి కన్నా విలువైన బంధువులు ఉన్నారా వెర్రితల్లీ !

**రాధ** : అవును. నెల జీతగాడివి నీకెలా తెలుసుంది. అభిమానమంటే? చిన్నప్పట్నుంచీ తల్లీ దండ్రీ పోతే నన్ను పెంచి పెద్దదాన్ని చేశాడు తాతయ్య. ఎంత ప్రాణప్రదంగా చూసేవాడో, ఒక్కరోజు కంటికి కనపడకపోతే ఎంతలా కొట్టుకు పోయేవాడో నీకేం అర్థమవుతుంది ?

**రాము** : నిజమే తల్లీ. నాకుతెలియనిమాట నిజమే ! ఒకటో తారీఖు దాటేక వారం రోజులయిపోయినా బాబుగారు జీతంరాళ్ళు చేతిలో పెట్టకపోతే మాత్రం మా జోరుగా కొట్టుకునేది. నా గుండె. ఒక చీర కొనుక్కోడానికో, ఒక నగ చేయించుకోడానికో మీరు డబ్బడిగినప్పుడు బాబుగారు

కొంచెం ఆలస్యం చేస్తే మీ ప్రాణమూ అలాగే కొట్టుకు పోయే దని నా నమ్మకం.

రాధ : ఎంతసేపూ వెధవలు డబ్బో డబ్బో అని ఏడుస్తారు.

రాము : పునిస్త్రీలు ఏడవరా తల్లీ ?

రాధ : మాటకి మాట మా బాగా నేర్పాడు తాతయ్య నీకు. ఎంతో చదువు కున్న వాడిలా స్పష్టంగా మాట్లాడం నేర్చేవు. ఇంతకీ నేనేదో డబ్బు మూటకట్టుకున్నానని అను కుంటా వుగాని తాతయ్య నాకు ఆస్తి అంతా డైరక్టుగా రాసి యిస్తేగా ? నేను ఎవర్నో పెళ్ళి చేసుకోవాలిట. అప్పుడుగాని ఆస్తి నాకు రాదుట.

రాము : సిద్ధంగానే ఉన్నాడుగా రామారావు ?

రాధ : ఛ! ఊరుకో. శవందగ్గిర పెళ్ళి మాటలు ! అయ్యో తాతయ్యా నీ ఒళ్ళో మళ్ళీకూర్చుని విన్న వించే అదృష్టం యీ జన్మకి తిరిగినాకు లేదుగదా !



రాము : మీరు తలుచుకుంటే ఆ అవకాశం దొరక్కపోదు.

రాధ : (ఆశ్చర్యంగా) అదేమిట్రా ?

రాము : అలా తొందరపడకండి మరి. (మొల్లోంచి చిన్న పొట్లాం తీసి చూపించి) ఇదిగో నవలోక ద ని. కాలకూట విషమూ, పాషాణమూ, గరళ భస్మమూ మిశ్రరు. అర తులం చప్పరిస్తిరా, అరక్షణంలో అం గారిని కలుసు కుంటారు. మంచినీళ్ళు తెమ్మని కలవా!

రాధ : (చికాకుతో, కోపంతో) ఇవాళ ఏమొచ్చిం దేమిట్రా నీకు? రామం, రామం, ఎక్కడున్నావు నువ్వు ? చూడు, యీ రాముడుగాడు....

[ రామం వస్తాడు ]

రామం : ఏం రా. ఏమి టా గొడవ ? ఇంకా ఎం సేపు ఇంట్లో శవాన్ని పెట్టుకు కూచుంటాం? వెంటనే ళ్ళి తీసుకెళ్ళే ఏర్పాటు చెయ్యి.

రాధ : (కన్నీళ్ళతో) తాతయ్యను తీసుకువె పోవలసిందేనా రామం!

రామం : మరేం చేస్తాం రాధా ! ఇంకానయం, పడక్కుర్చీలో ప్రాణం పోయింది. కొంచెం నాగరికులం నక బాధ లేక పోయింది. లేకపోతే ఎన్ని గొడవలు, ఎంత తంతు ! వెళ్ళరా రాముడూ !

[ రాముడు వెళ్ళిపోతాడు ]

రామం : ఊరుకో రాధా ! ఏం చేస్తాం ?

రాధ : నిజమే ఇప్పుడు నే నేం చెయ్యగలను ? పాపిష్టిదాన్ని ఉండగా ఆయన కెలాంటి సుఖమూ ఇవ్వలేకపోయాను. నా పెళ్ళి ఆయన కొక తీరని సమస్య అయి కూచుంది. నాకు లోకజ్ఞానం లేదనీ, ఇంత ఆస్తి నా పేర రాసేస్తే నాకు ఉపకారం కన్నా అపకారమే ఎక్కువ జరుగుతుం దనీ, ఆఖరికేదో నెలకో అయిదు వందలు వచ్చే భూములు మాత్రం నాకు మిగిల్చి, మిగిలినదంతా అనాధశరణాలయా నికి రాసిచ్చేస్తానని కూచున్నాడు తాతయ్య.

రామం : అప్పట్లోనే కదూ ! వారం రోజుల్లో ఏ మాటా నిశ్చ యించుకుని ఖచ్చితంగా చెప్పమని ఆయన నిన్ను బెది రిస్తా ?

రాధ : ఉత్త బెదిరింపే కాదు. ప్లీడరుతో మాటాడి కాగితాలు కూడా సిద్ధంచేశాడు తాతయ్య. అప్పుడే నేనో పెద్ద పొరబాటు పని చేశాను.

రామం : ఏవరు, వరహాలరాజు సంగతేనా ?

రాధ : అవును. ఆ రోజుల్లోనే ఒకనాడు సాయంకాలం అద్దె గది కోసం రాజు మా ఇంటికి వచ్చాడు. ఆ సమయానికి ఇంట్లో ఎవరూ లేరు. తెలుగు సినిమాల్ని ఎక్కువగా చూసే నాకు, అప్పట్లో రాజుని మించిన అందాల రాజు ఎవరూ కనబడ లేదు. ఇతడే కాబోలు నా హీరో అనుకుని ఆ సంగతి తాతయ్యతో చెప్పేశాను.

రామం : ఏమని ?

రాధ : ఎవరి పేరా ఆస్తి రాసిపారేసి నువ్వేమీ కాగితాలు ఖరాబు చెయ్యనక్కర్లేదూ, నా కంటికి ఒకడు నచ్చాడూ అని.

రామం : మీ తాతయ్య ఏమన్నాడు ?

రాధ : నీ మాట ఎవడు నమ్ముతాడు, పోనీ చూపొమ్మన్నాడు. 'అతన్ని తీసుకొచ్చి నాకు చూపించు' అన్నాడు.

రామం : పోనీ, ఆ ప్రకారం చెయ్యకపోయావా

రాధ : మేడమీద గదిలో సామాను పడేసి 'ఇదిగో, ఇప్పుడే వస్తా నన్న' రాజు ఎంత కాలమయినా రాండే నేనేం చెయ్యను ? తాతయ్య ఒళ్ళు మండిపోయింది. 'ఎవడు కొచ్చిన అబద్ధాలు ? నీలాంటి నిలకడలేని దానికి ఒకళ్ళు నచ్చడం కూడా ఏమిటి ? ఇవాళ సాయంకాలం లోగా నీకు నచ్చిన అబ్బాయిని చూపించావో సరేసరి....లేకపోతే ఆస్తిలో చిల్లిగవ్వ కూడా నీకు ఇవ్వను' అని స్పష్టంగా చెప్పేశాడు. ఆ ఉద్రేకంతో ఆయనకి అయాసం కూడా వచ్చేసింది. ఇంట్లో ఎప్పుడూ ఉండే డాక్టరుగారూ, రాముడూ కలసి ఆయన్ని ఆసుపత్రికి తీసికెళ్ళేరు. నేనూ వస్తానంటే 'నిన్ను చూస్తే ఆయనకి మంచెక్కువవుతోంది. ఇంట్లోనే ఉండు' అని డాక్టరుగారు దెబ్బలాడేరు. బొత్తిగా నిస్సహాయమైన స్థితిలో ఏడుస్తూ కూచున్నాను.

రామం : అప్పుడు ?

రాధ : తెలియనట్టు అడుగుతావేం రామం ? ఏదో అప్లికేషన్ ఫారంమీద తాతయ్య సంతకం కావాలంటూ నువ్వొచ్చావు. ఎప్పుడు ? ఎవరూ లేనివేళ. ఎక్కడికి ? సరాసరి నా హృదయ సీమలోకి, విచిత్రమైన నా పరిస్థితి వెల్లడించి అందాకా నిన్ను 'రాజు'గా ఉండమని ప్రార్థించాను. సరే నన్నావు. కానీ నువ్వే నా రాజుగా స్థిరపడిపోతావని నే నప్పు డనుకోలేదు సుమీ రామం !

రామం : నే నెందుకప్పు డలా వెంటనే ఒప్పేసుకున్నానో....

రాధ : చెప్పు, చెప్పు. నాకు జ్ఞాపకంలేదు.

రామం : నీకు నచ్చిన పెళ్ళికొడుకుగా మీ తాతయ్య ముందు నటించమన్నావు, అవునా ? అది నా కెంత ఇష్టమో నీకు తెలుసా ?

రాధ : ఏది ?

రామం : అదే, నటన అనేది. 'చాలు, జీవించడమనే నటన ఇంక అపుచెయ్యండి' అంటే జీవులు ఎంత బాధపడతాయో ఎంత ప్రయత్నించినా ఏ నాటకంలోనూ ఆఖరికి పళ్ళేలు మోసే పరిచారకుడి వేషమైనా దొరక్క నేనంత బాధ పడ్డాను.

రాధ : భగవంతుడనే మాయదారి డైరక్టరుతీసే జీవితమనే చిత్రమైన ఈ సినిమాలో మనందరం యాక్టర్సుం కాదా రామం ?

రామం : కావొచ్చు. కాని అరటి పువ్వు శిఖరంలాగ అంతర్నాటకం మరీ బాగుంటుంది. అందుకే నాకు నటన అంటే అంత ఇష్టం. ఇష్టంకాదు పిచ్చి. పిచ్చికాదు ప్రాణం. ప్రాణం కాదు సర్వస్వం....అందుకనే నా కాలేజీ రోజుల్నించి 'చిన్న పోర్షనైనా యిచ్చి పుణ్యం కట్టుకోండి మహా ప్రభూ!' అనిఅర్థమైన లెక్చరర్లకాళ్ళాపట్టుకున్నాను. కాని ఏం లాభం? ఉలుకూ పలుకూ లేని (శవంవైపు చూపించి) ఇలాంటి వేషమైనా ఇచ్చే దాత కనబడలేదు. అది ప్రేక్షకుల పూర్వజన్మ సుకృతం అంటారు గాని ఎవరు నమ్ముతారు? (ఆగి) అలాంటిది ఒక అప్సరసలాంటి అమ్మాయి పిలిచి 'మీరు పెళ్ళికొడుకు వేషం వెయ్యాలి' అంటే మీన మున్న ఏ మొగవాడు కాదనగలడు రాధా !

రాధ : కాని నువ్వెందుకు నాకు నచ్చేవో చెప్పెయ్యనా రామం ?

రామం : అంతకన్న నేను వినగోరేది ఉంటుందా రాధా ?

రాధ : అయితే విను నిన్ను నటించమన్నాను. నటించావు. వేషం వెయ్యమన్నాను. వేశావు అంతేగానివెర్రివేషాలూ, వెకిలి వేషాలూ, వెధవ్వేషాలూ వెయ్యలేదు. అదే నీ గొప్ప. ఆడపిల్ల కనబడగానే అందర్లాగా నీ కళ్ళల్లో చికిలింపు కనబడలేదు. నీ గొంతుకలో సకిలింపు వినబడ లేదు. అదే నీ ప్రత్యేకత. రాజుని చూసి నేనుప్రకటించిన భావం ప్రేమకాదనీ. భ్రమ మాత్రమేననీ అప్పుడే తెలుసుకున్నాను. ఈ సంగతి తాతయ్యకు చెప్పేలోగా....

[డాక్టరు వస్తాడు]

డాక్టరు : తాతయ్యే ఆయన పోర్షను అయిందనిపించేశాడు.

రాధ : మీరా డాక్టర్? ఇంతసేపూ ఎక్కడ ఉన్నారు ?

డాక్టరు : ఈ పక్కగదిలోనే ఉండి మీ మాటలన్నీ వింటున్నాను.

రాధ : మీరు పెద్దవారు అంతా తెలిసి ఇలా చెయ్యొచ్చునా ?

[రాముడు వస్తాడు]

రాము : మీరు చిన్నవారు. ఇద్దరూ కలసి యిలా నాటకా లాడొచ్చునా ?


రామం : ఇంకా నువ్వు వెళ్ళనే లేదట్రా ?

రాము : లేదు బాబూ, ఇప్పుడే కడుపునిండా భోంచేసి వస్తున్నాను.

రామం : ఎందుకురా, అంత తేలికగా మాటాడుతావ్ .... చచ్చిపోయిన వారు ఎంత అదృష్టవంతులనీ !

రాము : ఎంచేత బాబూ ?

రామం : ఇవాళ పొద్దున్నదాకా తాతయ్య ఎంత బాధపడ్డాడో చూడు. ఇప్పుడా శరీరం ఎంత ధీమాగా నిశ్చింతగా ఉందో చూడు. ఇక ఏ చింతలూ ఏ బాధలూ ఆయనకి అంటవు. ఇది అదృష్టం కాదంటావా ?




రాము : చదువుకోనివాణ్ణి నాకేం తెలుస్తుంది. మీ కంత నమ్మకముంటే మీరుకూడా అదే అదృష్టం ఎందుకు పంచుకోకూడదు ? (మొల్లోంచి పొట్లంతీసి) కళ్ళు మూసుకుని ఆ అనండి. తెల్లగా ఉన్నా చల్లగా లోకాలు దాటించగలదు ఈ భస్మం.

రాధ : నీ కేమొచ్చిందిరా ? ఇవాళ అందర్నీ పంపిచ్చేద్దామని చూస్తున్నావ్ !

రాము : మీలా బాబుగార్నే పుణ్యం కట్టుకోలేరు గద !

రాధ : నేనేదో తాతయ్య చావుకి కారణం అంటాడేమిటి డాక్టర్ ?

డాక్టరు : అందుకు సందేహమా, సుందరీ ?

రామం : రాధ తాతయ్య చావుకి కారణమా ?

రాధ : నేనా ? చేజేతులా తాతయ్యను చంపేసానా ?

రాము : అందుకు అనుమానమా అమ్మతల్లీ !

రామం : నువ్వు నోరు ముయ్యరే. (డాక్టరు తో) మీ రలా ఎలా అనగలిగేరు ?

డాక్టరు : అనడానికేముంది ? ఆయనసలే ఒంటి జబ్బు మనిషి. మనవరాలి పెళ్ళి ఎలా అవుతుందా అనే బెంగతో ఆయన రోగం ఎక్కువైంది. ఈ కలికాలం అబ్బాయిలు కడప లోని నల్లని రాళ్ళు. ఒక్కడైనా ఆయన మాట మన్నించిందా ? వచ్చిన ఏ సంబంధమూ ఒప్పుకోదు. పోనీ, తనకి ఎలాంటివాడు నచ్చుతాడో అదీ చెప్పదు. లక్షలకి లక్షలు ఇలాంటి అరటిక్కెట్టు మనిషి ఎలా అప్పచెప్పి వెళ్ళగలడు ! ఎన్ని మందులిచ్చిన అందుకే ఆయన రోగం కుదర్లేదు. పిల్ల పెళ్ళిచూసే అదృష్టమూ ఆయన కక్కలగలేదు.

రామం : పోనీ, అంత తన మంచేదో తనకి తెలియనంత అమాయకురాలు మనవరాలు అని తెలిసినప్పుడు, అన్ని విధాలా మంచిదైన సంబంధం తనే నిశ్చయించేసి పిల్ల మెడలు వంచి మూడెట్టించలేకపోయాడేం ఆయన ?

రాధ : తాతయ్య సంగతి తెలుస్తే నువ్వలా అనవు రామం. నేనంటే ఎంతో ఇష్టం తాతయ్యకి. (కన్నీళ్ళు తుడుచుకుంటూ నాకు ఇష్టంలేని పనేదీ చెయ్యలేదు తాతయ్య.

రాము : మరి మీ కిష్టం లేకుండా ఎలా చచ్చిపోయాడంట ?

రాధ : అబ్బబ్బ.... నువ్వూరుకోరా !

రామం : సరే, జబ్బెక్కువై పోయిందన్నారు. తరువాత ?

రాము : జబ్బెక్కువై పోయాక, ఇంక తరువాత ఏమిటి ? పైకి టిక్కెట్టే !

డాక్టరు : నువ్వుండరా. నన్ను చెప్పనియ్యి. బ్లడ్ ప్రెషర్ మరీ ఎక్కువై పోయి హార్టు ఎటేక్సు కూడా వస్తున్న సందర్భంలో ఆయనకి పిసుగత్తి ఆస్తంతా అనాధశరణాలయానికి రాసేస్తానని కూడన్నారు. అంతలో 'నా కీ అబ్బాయి నచ్చేడు తాతయ్యా' అంటూ అమ్మాయి ఆశకల్పించింది. ఒక పట్టాన అబ్బాయిని చూపించలేదు. ఆఖరికి 'ఇవాళ ఆస్తి రాసేస్తున్నాను' అని ఆయన అంటే 'ఇదిగో ఇతనే' అని ఈ రామారావుని పరిచయం చేసింది. రాజుని ప్రేమించి ఇతన్నెందుకు పెళ్ళికొడుకుగా ప్రవేశపెట్టిందో భగవంతుడికే తెలియాలి మరి.

రామం : అక్కర్లేదు ఆమాత్రం "ఆలోచి" మనకే తెలుస్తుంది. ఎర్రగా బుర్రగా ఉన్నాడు. ఎగి మెళ్లో దం దేస్తే ఏం తప్పు ? అనుకుంది. ఆ సాయంకాలమే వస్తానన్న రాజు వారం రోజులయినా ఊడిపడలేద చిత్రమైన పరిస్థితిలో తన మాట నిలబెట్టుకోడానికి నన్న లా పరిచయం చెయ్యక తప్పలేదు కాబోలు... పొరపాటే ..అలాంటి పొరపాటే అందరం చేస్తూ ఉంటాం.

రాము : అప్పుడప్పుడు ప్రాణాలు తీస్తూ ఉ టాం.

రాధ : అయితే ఆ బెంగతోనే తాతయ మరణించా డంటారా డాక్టర్ ?

డాక్టరు : నన్ను పూర్తిగా చెప్పనియ్య రా మ్మా ! రామారావుని చూసి మెచ్చుకుని తాతయ్య కొం మనశ్శాంతి పొందు తున్న రోజుల్లో అసలు రాజు రా వచ్చేశాడు.

రాము : కిరసనాయిలు దొరకని ఈ రోజుల్ల కూడా కొంపకి నిప్పంటించేశాడు. ఆ వేడికి అమ్మాయిగారు నిలబడలేక పోయింది.

రాధ : వాడి మొహం. వాడేం చెయ్యగలడు ! రామారావుకి మిత్రుడిగా రాజుని పరిచయంచేసి ఇంట్లో ఆ మాత్రం స్థానం ఇచ్చేను, ఇంకా పంచిదాన్ని గనక ! నామీద అధార్టీ చూపించడానికి, అత్యాచారం చెయ్యడానికి ఎప్పుడైతే ప్రయత్నించాడో, అప్పుడే రాజు కొద్దితనం బయట పడిపోయింది ! అంతేకాదు; వారం రోజులపాటు ఇంట్లో ఉండి కూడాకూడా తిరుగుతున్నా, నేను వచ్చిన వరుడిగా పరిచయం చెయ్యబడినా ఎంతో సంస్కారమూ, సభ్యతా చూపించి, తాతయ్య చివరి రోజుల్లో సేవచేసి ఆయన తలలో నాలికగా మెలిగిన రామం మంచితనమూ అప్పుడే అందరికీ తెలిసింది. నేను ఇ త అర్భకురాల్నయినా, అందరూ ఊహించినంత అమాయకురాల్ని మాత్రం కాదు. కాని, వరహాలరాజు ఎంత తొందర్లో బయటపడిపోయాడు ! నిగనిగలాడే బూటు పైపై మెరుగు చూసి భ్రమపడి అలా ఉండిపోయాను కాను. నయమే ఆ బూటుకింద ఎన్ని మేకులున్నాయని !

[రాజు వస్తాడు.]

రాజు : కాని, నువ్వు ఆలస్యం చేశావు రాధా ! ఈ బూటు నీ పీకలమీద ఉంది. దీన్నుంచి తప్పించుకోడం నీ తరం కాదనుకుంటాను.

రామం : నువ్వెప్పుడొచ్చావ్ రాజూ ?




ఆరోగ్యమునకు, బలమునకు


సిరిటోన్

వాడండి

తయారు చేయువారు :

సౌత్ ఇండియా రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్,

సిరినగర్ :: విజయవాడ-7.




రాజు : ఏర్పాట్లన్నీ పూర్తి చేసుకుని ఇప్పుడే వస్తున్నాను.

రామం : అదేమిటి, తాతయ్య పోయాడని నీకెలా తెలుసు ?

రాజు : నేను వేసుకున్న ప్రోగ్రాంకి సాధారణంగా తిరుగుండదులే అందుకూ !

రామం : ఏమిటి నీ మాటల కర్థం ?

రాజు : చెప్పడానికి నా కిప్పుడు టైం లేదు. అనుకున్నట్టుగానే అంతా పూర్తిచేశారు కదూ డాక్టర్‌జీ

డాక్టరు : అవును రాజూ ! మనం ఎక్స్‌పెక్ట్ చేసినట్టే, సరిగ్గా ఎనిమిదీ ఎనిమిదిన్నర మధ్యనే ప్రాణం పోయింది.

రాము : యముడైనా ఇంత లెక్కప్రకారం ప్రాణాలు తియ్యడు.

రాధ : ఏమిటి మీరంతా అంటున్నది ? తాతయ్య ప్రాణం ఎప్పుడు పోతుందో మీరంతా ముందే ఊహించారా ? అంటే....

రాము : (మొల్లోంచి పొట్లం తీసి) ఇదివరకే చెప్పలేదా చిట్టి తల్లీ దీని ప్రభావం....పాపం, పెద్దయ్యగారి బాధలు చూడలేకా.... (కళ్ళు తుడుచుకుంటాడు)

రాజు : మీ యిద్దరి కలయికా చూసి భరించలేక....

డాక్టరు : ఏదో చంద్రుడికో నూలుపోగు అన్నట్టు....

రాము : ఉడతాభక్తిగా ఆయనగారికి విషప్రయోగం చేయించాం

రాధ )
రామం) ఆఁ ఆఁ విషప్రయోగమా ?

రాజు : అవును విషప్రయోగమే. ఎన్నాళ్ళకీ ముసలి పీనుగులు చావకుండా ఉట్టికట్టుకుని ఊరేగుతుంటే చూరు పట్టుకుని వేళ్ళాడుతుంటే పడుచువాళ్ళు మరేం చేస్తారేం ?

రాము : (రామంతో) పైకి అలా విచారం నటిస్తున్నారుగాని, బాబుగారు పైకి దాటేసినందుకు మీకు మాత్రం లోపల్లోపల ఆనందంగా లేదా యేం ?

రామం : ఛీ....నోర్మూయ్యి. అందరూ మీలాంటి నీచులే ఉంటారనుకున్నావా ? ఒక్క ముసిలి ముదివగ్గు ప్రాణం తియ్యడానికి యింతమంది సిద్ధమైనారా ? ఆయన ఉప్పుతింటూ, ఆయన్నే యింత దారుణమైన హత్య చెయ్యడానికి మీకు చేతులెలా వచ్చాయి ?

రాము : ఎలాగో చెప్పమన్నారా ? చెప్పమన్నారా ? (ఎడం అరచేతిలోని మందు కుడిచెయ్యి వేళ్ళతో నోట్లో వేస్తున్నట్టు నటించి) ఇదిగో యిలాగ. నా దగ్గర మిగిలింది మరి ఆ బాపతే కదా ?

రామం : ఛీ....నీ వెకిలి తనానికి వేళాకోళానికి సమయమూ సందర్భమూలేవు. ఎన్నో ఏళ్ళనుంచి యింట్లో కనిపెట్టుకుని ఉన్నావు. నీ యజమానినే చంపడానికి నీకు శక్తెలా వచ్చింది ?

రాము : రాజా బాబు పదివేల రూపాయలు యిస్తామని చెప్పేరు. పిక్కలా ఉన్నాను నేను. పదముగ్గురు పిల్లలు నాకు. ఈ ముసలాయన కోసం నేనెక్కడ చావను ? అందుకని నా

కోసమే ఆయన్ని చావమని వ మపెట్టి బ తి మా లుకున్నాను, మాట నిలబెట్టు కున్నా ం మహారాజా. (శవానికి నమస్కారం చేస్తాడు)

రాధ : పోనీ వాడంటే దుర్మార్గపు వెధ: ఏడాదై బంధువులా యింట్లో ఉన్నావు. ఇలాంటి పని: నువ్వెలా సిద్ధపడ్డావు డాక్టర్ ?

డాక్టరు : పాతికవేలు ఇస్తానని రాసిచ్చాడు తల్లీ ! అంత డబ్బు సునాయాసంగా వచ్చి ఒళ్లో ప తూంటే ఇంత చిన్న ప్రయోగం చేసి చూడ్డంలో నా ం తప్పు కనబడలేదు రాధమ్మా !

రాధ : ఛీ.... మీరు మనుషులు కారు. క్షసులు. రాక్షసులైనా కారు. పశువులు. మిమ్మల్ని నమ్మి ఏళ్ళ తరబడి పోషించినందు కిదేనా మీరు చూపించవల న కృతజ్ఞత ?

రాము : ఇంతకీ ఏది చావు, ఏది పుట్టుక? క్కడున్న మనందరిలో ఎవరు జీవం, ఎవరు శవం ? మ మందరం భగవంతుని చేతిలో కీలుబొమ్మలం. నిమిత్తమ తులం. ఆయన ఆయుర్దాయం మూడింది, చచ్చాడు. లేక ోతే చచ్చినా చావడు.

రామం : అలాగే పోలీస్ స్టేషనులో చెబు పుగాని ఈ వేదాంతం. సాటి ఖైదీలకు ఎక్కడ్డుపు గాని తత్వబోధ. రాధా ! ఇంకా అలా చూస్తావేం ? పోలీస కి ఫోను చెయ్యి.

డాక్టరు : (రాధ చెయ్యి గట్టిగా పట్టుకుని) అదంత సుళువు కాదు సుందరీ !

రాధ : (విడిపించుకోడానికి విఫలయత్నం చేస్తూ) ఎంత ఘోరం. అందరూ కలసి కుట్ర చేసి య మాన్నే అంతమొందిస్తారా ? ఇంత ఆస్తికి వారసురాలే నన్నే బంధిస్తారా ?

రామం : డాక్టర్ .... రాధ చెయ్యి విడిచిపెట్టు .తాతయ్యకి మందులో విషం పెట్టి ఎప్పుడయితే హత్య శావో ఆనాడే నీలో మానవత్వం మంట కలిసింది. అప యకురాలైన ఆడదాని మీద చెయ్యి చేసుకోడానికూడా ఆనాడు నీకు ఉచ్చమూ నీచమూ లేకపోయింది. వెంటనే మె చెయ్యి విడిచిపెడతావా, నా భుజ బలం ప్రదర్శించ: న్నావా ?

రాము : ఈసారి ఎప్పుడైనా బరువు ఎత్తే : టీలు ఊళ్ళో జరిగితే నే చెబుతానూ, అంతదాకా స్త తమాయించమ్మా రామం.... ఎంచేతంటే నేనూ రా: ఇద్దరం ఉన్నామూ, డాక్టరిమీద చెయ్యేస్తే ఊరుకోం : 3, ఏమనుకున్నావో !

రాధ : రాముడూ, నువ్వేనా మాటాడుతున దీ ! చిన్నప్పట్నుంచి నన్ను ఎత్తుకుమోశావే, ఇందుకేన ?

రాము : అప్పుడే ఏంచూశారు ! ముందు వ ందు మీకే తెలుస్తుంది ఈ రామ కింకరుడి తడాఖా.

రాజు : పిల్ల పోయినట్టైనా పెద్ద క్రతో కొట్టేద్దాంరా. ఇదిగో తాడు (రాజూ, రాముడూ కలసి రామంని బలవంతంగా కుర్చీలో కూచోపెట్టి తాడుతో కట్టేస్తారు.)

రాధ : (డాక్టరు చేతిలో గిలగిల తన్నుకుంటూ) రామం, నీకు మా ఇంట్లో జరుగుతున్న అన్యాయం, అవమానం చూసి భరించలేకుండా ఉన్నాను, అశక్తురాల్ని, నన్ను క్షమించు. తాతయ్యే నయం. ఇంత ఘోరం చూడకుండా ముందే వెళ్ళిపోయాడు. పాపిష్టిదాన్ని, నాకైనా వచ్చింది కాదు, చావు !

రాము : మీ రలా నిరాశపడవద్దని ఇదివరకే చెప్పలేదా చిట్టితల్లీ ! (మొల్లోంచి పొట్లం తీసి) ఒక చిటికెడు సేవించరాదా ! పైపై లోకాలలో విహరించరాదా ? పోనీ ఆయనంత కష్టపడితే చూళ్ళేమంటున్నారు. ఎలాగా కాళ్ళూ చేతులూ కట్టబడి వున్నాడు. వీరుడికీ, అభిమానవంతుడికీ ఇంతకన్న చావు నయం కదా ! ఒక మోతాదు వారికీ సరఫరా చేస్తే ఈ యిహలోక బంధనాలు ఇక నడలిపోవా చిట్టితల్లీ !

[డాక్టరూ, రాజూ కలసి గట్టిగా నవ్వుతారు]

రాధ : సిగ్గులేని మొహాలకు నవ్వే సింగారం.

రాము : ఓసి, ఓసోసి, సిగ్గున్న మొహాలకి జరుగుతోంది కమామా గొప్ప సింగారం ! ఒకడు చచ్చిపడి వున్నాడు. ప్రియుడు కట్టబడి వున్నాడు. నిప్పు తొక్కిన కోతిలా, తుప్పు తుప్పుమని ఇంకా గెంతుతా వెందుకే, కప్పు తల్లీ ! దేన్ని చూసుకునే ?

రామం : దేన్నా? నీతిని చూసుకుని, నిజాయితీని చూసుకుని. ఇంత క్లిష్ట పరిస్థితిలో వున్నా ఇంకా వదలని నమ్మకాన్ని చూసుకుని. నడలని దైవభక్తిని చూసుకుని.

రాజు : ఏడిశావ్ ! ఏది చూసుకోవాలో నేను చెబుతానుండు. రాముడూ ! ఆ శవం ఉన్న కుర్చీ ఇతనివైపు తిప్పు. (రాముడు అలాగే చేస్తాడు) ఈసారి ఒకర్నొకరు చూసుకుంటూ కూచోండి; ఇంచుమించు ఒకే పరిస్థితిలో ఉన్నారు గనక.

రాము : (ఇద్దర్నీ చూపించి, చేతులు తిప్పుతూ) ఏమిటో అనుకుంటాంగాని ఇందులో బతికున్నది ఎవరు, చచ్చి ఉన్నది ఎవరు ? అంతా భ్రమ. మాయ. బాధ.... ఖర్మ.... మిధ్య.... గోల....

రాజు : నీ సోది చాలించుగాని, ఇంకా ఇక్కడే టైం వేస్టు చేస్తే అవతల ముహూర్తం మించిపోదూ ?

రాము : అవునవును. ముఖ్యమైన ఆ మాటే మరిచిపోయాం.

రామం : ముహూర్తమా ?

రాజు : మరి ఇదాక నే వస్తూ ఏర్పాట్లన్నీ అయిపోయాయి అన్నావే. దేని కనుకున్నావ్ ?

రామం : దేనికి ముహూర్తం ?

రాము : వివాహ శుభమహోత్సవం బాబూ !

రామం : ఎవరికి ?

రాజు : ఇదిగో, ముహూర్తం పెట్టించిన కా తం. చదువు వైద్యోత్తమా, నాకు సిగ్గు వేస్తోందీ....

డాక్టరు : (పసుపు కాగితం తీసుకుని చ పుతూ - సాగదీస్తూ) శ్రీరస్తూ, శుభమస్తూ, అవిఘ్నమస్తు !

రాము : (వెక్కిరిస్తూ) కానిస్తూ, పోనిస్తూ, లిస్తూ !

డాక్టరు : స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సర ..

రాజు : అసలు సంగతి చదవ్వయ్యా మార గడా !

డాక్టరు : ....తేదీన ఉదయం పదకొండు ర గంటల శుభ ముహూర్తమునందు....

రామం : ఇవాళే నన్నమాట.

రాధ : సర్గా ఇంకో గంటున్న దన్నమాట

రాజు : వధూవరుల పేర్లు చదవ్వయ్యా శి ర్యా !

డాక్టరు : ఇదిగో వస్తున్నా మరి....చిరంజీవి వరహాలరాజునకు, శేటు రఘుపతిరావు బావగారి నవరాలు చిరంజీవి సౌభాగ్యవతి రాధాకుమారిని యిచ్చి వాహము జరిపించుటకు పెద్దలు నిశ్చయించిరి

రాధ : (కోపంతో వణికిపోతూ) పెద్దలు శ్చయించిరా ? ఎవరా పెద్దలు ? దవడవాయించిరి, పీక తీ ంచిరి అన్నారుకారు. పీడా పోయిరి. నన్ను అడక్కుండ ఇష్టమొచ్చినట్టు నిర్ణయాలు చెయ్యడానికీ, నా యిష్టంలే ండా నన్ను కట్టపెట్టడానికి యీ పెద్దలు ఎవరు ? ఈ హాలరాజు ఎవడు ?

రాజు : ఎవడా ? (కాలరెత్తి) ఇటుచూడు రాధాకుమారీ వీడూ వరహాలరాజు గాడు, కాబోయే నీ మొగుడుగాడు.

రాధ : (దీనంగా) ఎంత అన్యాయం తల ట్టేవు రాజూ !

రాజు : నీకన్నానా రాధా ?

రాధ : నేను నీకు అన్యాయం చేశానా ?

రాజు : కాదామరి ? ఒక్కసారి మొదట్నుంచీ జరిగింది ఆలోచించుకో. ఆరోజు సాయంకాలం యింట్లో అప్పుడెవరూ లేరు. 'మీ మేడమీద గదిలో ఖాళీ న్నదట ?' అంటూ నేను మీ యింటికి వచ్చాను. అ డు నువ్వేమన్నావో గుర్తుందా !

రాధ : ఏమీ అన్నట్టు గుర్తులేదు.

రాజు : అవున్లే ఎందుకు గుర్తుంటుందీ ? అయినా నువ్వు ఏమీ అనవి మాట నిజమే. కాని ఎన్నో ఉన్నట్టు ఒక్క నవ్వు విసిరి పారేశావ్. దాని అర్థం ఏమిటో తెలుసా ?

రాధ : ఏమిటది ?

రాజు : నీ నవ్వు అర్థమేమిటంటే మా మేడమీద గది ఖాళీగా ఉందోలేదో నీ కెందుకు? నా మేనుమీద హృది ఖాళీగానే ఉంది. వెంటనే వచ్చి ప్రవేశించు అనికాదా ? నీ మాటలకీ చేష్టలకీ అప్పట్లో ఆ అర్థంలేదా ? నిజంచెప్పు,

రాధ : నీ పైపై మెరుగులు చూసి నేను మోసపోయి ఉండొచ్చు. దానికేం ?

రాజు : అంత సుళువుగా ఇష్టం లేకపోతే తన్నిపారెయ్యడానికి ఇదేం ఇంతింత పిల్లలు కట్టిన ఇసకగూడు అనుకున్నావా ? అందం చూపించావు. ఆశ కల్పించావు. అక్కర్లేదు, పొమ్మని అవమానం చెయ్యడానికి ఎక్కణ్ణుంచి వచ్చింది నీకీ అధికారం ?

రాధ : అలాంటి వాడివి వెంటనే ఎందుకు వచ్చావు కావు ? వారం రోజులు ఎక్కడికో ఎందుకు పారిపోయావు ?

రాజు : మా అమ్మకి హఠాత్తుగా జబ్బు చేసింది. మా ఇల్లు అప్పులవాళ్ళ పాలయింది. అనుకోకుండా చిక్కులు వచ్చి వెంటనే రావటం కుదర్లేదు. అన్నీ ఎలాగో భరించి గంపెడాశతో తిరిగివస్తే, ఇక్కడ ఏం మిగిలింది ! (రామంని చూపిస్తూ) ఈ మేకుగాడు ఇక్కడ స్థిరపడిపోయి, మరి కదల్నని కూచున్నాడు.

రాము : అందుకనేగా ఈ కుర్చీలో స్థిరంగా, మరి కదలకుండా కట్టేసి కూచోబెడతా ?

రాజు : ఇంత ఆశాభంగం పొందేక నేను ఊరుకుంటానను కున్నావా ?

రాధ : అయితే, అందుకని నన్ను అవమానం చేస్తావా ? నామీద అధార్టీ చెలాయిస్తావా ? అత్యాచారం చెయ్యడానికి ప్రయత్నిస్తావా ? మొదట్లో పొరబడినా, నాలోని విచక్షణా జ్ఞానమే నన్ను రక్షించింది. నువ్వు ప్రేమించింది నన్ను కాదనీ, నా ఆస్తిననీ ఎప్పుడైతే తెలిసిందో, అప్పుడే నిన్ను అసహ్యించుకున్నాను. వారం పైగా పెళ్ళి కొడుకుగా పరిచయం చెయ్యబడి మా ఇంట్లోనే ఉన్నాడు. (రామంని చూపిస్తూ) ఒక్కనాడైనా హద్దు మీరేదేమో కనుక్కో.

రాజు : చేతకాని చవట....ఈ అనాచారపు రోజుల్లో మడిగట్టుకు కూచుంటే ఎవడు హరించను. కాని రాధా ! ఒక్కటే చెబుతున్నాను విను. నీలాంటి అమ్మాయిలు మాలాంటి యువకుల హృదయాలతో ఆటలాడుకోటానికి ప్రయత్నించారో....ఇప్పుడు నీకు పట్టిన గతే పడుతుంది. మితిమీరి

ముద్దుచేసి పిల్లల్ని పెంచారో... ఇప్పుడు మీ తాతయ్యకు పట్టిన గతే పడుతుంది. అనవసరంగా ఇంకొకరి కూటిలో మన్ను పొయ్యడానికి ప్రయత్నించారా .... ఇప్పుడు నీ ప్రియుడికి పట్టిన గతే పడుతుంది.

డాక్టరు : రాజా, ముహూర్తం వేళ దాటిపోతోంది.

రాము : అవునవును. రెండు పెళ్ళిళ్ళు అయిపోయాయి. ఇంకో పెళ్ళి అసలైన్ది వుండే పోయిందిగా ?

రామం : అదేమిటి ?

రాము : ఏమిటా ? ముసలాయనకి ముందే అయింది మృత్యువుతో పెళ్ళి. కాలు కదపకుండా అయింది తమరి పెళ్ళి. ఇక మిగిలింది అసలు పెళ్ళి. రాజాగారికి, రాధమ్మ తల్లికీ !

రాధ : నోర్మూయ్! వాడికి లేకపోతే నీకేం లేకపోయిందా బుద్ధి ? ఇంత దుఃఖంలో వున్నాను. ఇంత కష్టంలో వున్నాను. తాతయ్య చనిపోయి ఒక పూటయినా అవలేదే. ఇప్పుడు నాకు పెళ్ళా ? మైల బట్టలతోనే మంగళ స్నానాలా ?

రాజా : అందుకనేగా, ఇంతటి అధికారి చచ్చిపోయాడని తెలిస్తే సాటి బంధువు లందరూ చుట్టబెట్టి పరామర్శలకి తగులు తుంటారని, చావు కబురు పైకి పొక్కకుండా అంత జాగ్రత్తగా కట్టుదిట్టాలు చేశామూ ? మళ్ళీ నెలదాకా ముహూర్తాలు లేవుట. అదిగాక పెళ్ళయితే గాని నీకు ఆస్తి రాదుగా ? ఆస్తి నీకూ, నీ ద్వారా నాకూ చేరదుగా ?

డాక్టరు : ఆ ఆస్తి మీ చేతికి వస్తేగాని నా పాతికవేలూ రావుగా ?

రాము : నా పదివేల రూపాయిలూ జేబులో పడవుగా ?

డాక్టరు : అందుకనీ

రాము : ఇంకా ఆలస్యం ఎందుకనీ

డాక్టరు : పెద్ద లందరం కూడుకునీ

రాము : మాట్లాడుకునీ

రాజా : ఇలా నిర్ణయించడం జరిగింది. ఇంతకీ యీ పెళ్ళి అయ్యాక కూడా నీకు వేరే ప్రత్యేకించి పెళ్ళి ఒకటి చెయ్యాలి.

రాధ : అదేమిటి ?


## WE OFFER THE FOLLOWING COMPETITIVE RATES OF INTEREST ON DEPOSITS

**On Fixed Deposits For**

| | | |
|---|---|---|
| 91 DAYS AND OVER BUT LESS THAN 6 MONTHS | ... | 5-1/8 % P. A. |
| 6 MONTHS AND OVER BUT LESS THAN 1 YEAR | ... | 5-5/8 % „ |
| 1 YEAR AND OVER BUT LESS THAN 2 YEARS | ... | 6-1/8 % „ |
| 2 YEARS AND OVER BUT LESS THAN 3 YEARS | ... | 6-3/8 % „ |
| 3 YEARS AND OVER BUT LESS THAN 5 YEARS | ... | 6-5/8 % „ |
| 5 YEARS AND OVER BUT LESS THAN 7 YEARS | ... | 7-1/8 % „ |
| 7 YEARS AND OVER BUT LESS THAN 9 YEARS | ... | 7-3/8 % „ |
| 9 YEARS AND OVER ... | ... | 7-5/8 % „ |
| **On Savings Bank Deposits** .... | .... | 4 % P. A. |

A network of 1 9 Branches throughout the States of Andhra Pradesh, Madras, Mysore, Maharashtra, Orissa, West Bengal and at New Delhi.

* All kinds of banking business including Foreign Exchange transacted.

** For further particulars, please contact our branch nearest to you.


# THE ANDHRA BANK LTD.

(Regd. Office : Machilipatnam)
Central Office : **HYDERABAD**

**K. S. Dutt**
Chairman

**T. R. Bhagavat**
General Manager

రాజు : ఏమిటా, మనిద్దరికీ పెళ్ళవగానే విల్లు ప్రకారం ఆస్తంతా ఎలాగూ వచ్చేస్తుంది గదా. అప్పుడు యింకా నువ్వెందుకు? అది గాక ఆస్తిమీదే తప్ప నీ మీద నాకు మోజులేదని నువ్వే అన్నావు కదా, ఇంకా నువ్వు బతికుండడం మంచి దంటావా? అందుకని మత్తుమందు యిచ్చి నీ పీక పిసకడం గాని....



డాక్టరు : కాళ్ళూ చేతులూ కట్టేసి నూతిలో ఎత్తెయ్యడం గాని.

రాజు : పదునైన కత్తితో జాలిలేని నీ గుండెపై ఒక పోటు పొడవడం గాని చేసి, నీకు దివ్యమైన పెళ్ళిజరిపిస్తాం.

రాము : ఎంత వెర్రివారు మీరు ! దగ్గిర ఉన్న 'పరలోక దర్శిని' చూస్తే మరచిపోయారా ? డాక్టరుగారూ, అన్ని తెలిసున్న మీకే యింత మతిమరుపా ? ఎంత సిగ్గు ఇదిగో.... (మొల్లోంచి పొట్లం తీసి) ఒకింత దీ మింగి, ఆత్మ హత్య చేసుకోమని అమూల్యమైన నా సలహా.

రాజు : (వాటి చూసుకుని) ఈ కబుర్ల కేమొ గాని - రాధా ! వేళ మించిపోతోంది. వెంటనే పెళ్ళి బయలుదెరు. బయట కారు సిద్దంగా ఉంది. రెండ వీధులు దాటితే, వెంకటరమణమూర్తి కోవెలలో వివాహ మండపం రెడీగా ఉంటుంది. ఊఁ, కదులు ! నువ్వు అ పడి, నన్ను అల్లరిపెట్టక మర్యాదగా బయలుదేరు. నేను అన్నిటికీ తెగించి ఉన్నాను.

రాధ : నేనూ అన్నిటికీ తెగించే ఉన్నాను. ఏం వో చేసుకో !

రాజు : ఎత్తుకు తీసుకువెెరతాను. కట్టేసి పుస్తె కతాను.

రాధ : ఎంత అవస్థ వచ్చిపడింది రామం ! ఇ అవుతుందని కలలోకూడా అనుకోలేదు !

రామం : అన్నీ వింటూ, చూస్తూ కూడా నే నె చేతకానివాణ్ణి అయిపోయాను రాధా ! తాతయ్యను రక్షించుకోలేక పోయాను; నిన్నూ రక్షించుకోలేకపో న్నను.

రాము : తర్వాత తీరిగ్గా ఏడుద్దురుగాని వాళ్ళని నివ్వండి.

రాధ : డాక్టర్ ! ఆఖరిసారి అడుగుతున్నాను మీరు నాకేమీ సాయం చెయ్యలేరా ?

డాక్టరు : కావలిస్తే, పెళ్ళి సావిడిలోకి చెయి సా యం చేయడానికి నాకేం అభ్యంతరంలేదు రాధమ్మా !

రాధ : ఛ ! నీలాంటివాణ్ణి అడిగినందుకు నేను పడుతున్నాను.

ఒరేయ్ రాముడూ ! నువ్వు డబ్బుకి అన్నీ అమ్మేసుకున్నావుట్రా ? నీదన్నది ఏదీ మిగలలేదట్రా ?

రాము : నాదన్నది ప్రస్తుతం ఒక చిన్న పొట్లం ఉంది తల్లీ ! మీరంతగా అడుగుతూంటే ఇవ్వకుండా ఉండగలనా ?

(మొల్లో చెయ్యి పెడతాడు)

రాజు : (రాధ చెయ్యి గట్టిగా పట్టుకుని) అయిన ఆలస్యం చాలు. పద !

రాధ : నేనే వస్తాను; చెయ్యొదులు.

రాజు : అలా దారికిరా. అయితే పద !

రాధ : ఎంత భాగ్యం అనుభవించాను; ఆఖరికి ఎలాంటి నిర్భాగ్యపు స్థితిలో పడ్డాను ! తాతయ్యా, శలవు. నువ్వు లేక పోబట్టికదా, నాకీవాళ ఇలాంటి అవస్థ వచ్చింది ! నువ్వే బతికి ఉంటే, నాకింత అన్యాయం జరుగుతూ ఉంటే చూస్తూ ఊరుకుంటావా ?

రాజు : (వెటకారంగా నవ్వుతూ) బాగానే అడుగుతున్నావు. బతికున్న మనిషితో మాటాడినట్టు మాటాడుతున్నావే ! అడుగు.... అడుగు. పెళ్ళిముందు కాస్సేపు వినోద కార్యక్రమం.

రాధ : నీ కలాగే ఉంటుంది. హృదయంలేని కర్కోటకుడవి. నీకు ప్రేమాభిమానాలు ఎలా బోధపడతాయి ? (తాతయ్యకి నమస్కరించి) తాతయ్యా ! నా తప్పుల్ని క్షమించు. నీకే విధంగానూ మనశ్శాంతి నియ్యలేకపోయాను. నన్ను మన్నించు.

రాము : కారు డ్రైవరు సిద్ధంగా ఉన్నాడో, లేదో నేను వెళ్ళి చూసొస్తాను ! (వెళ్ళిపోతాడు)

రాజు : రాధా ! ఇంకా ఎందుకు నీ కీ వెర్రి భ్రమ ! నిన్నెవరు రక్షిస్తారు ? డబ్బుకి దాసోహమన్న ఈ డాక్టరా ? పైసకు పరవశించిపోయిన ఆ నేస్తుడా? కాళ్ళూ చేతులూ కదల్లేని స్థితిలో వున్న నీ ప్రియుడా ? చచ్చి కొన్ని గంట లయినా ఏ సంస్కారమూ ఎరుగని ఈ వృద్ధుడా? ఎవడు, ఎవ డిందులో నిన్ను రక్షించే నాథుడు ?

రాధ : (దుఃఖాన్ని కష్టపడి ఆపుకుంటూ) ఉన్నన్నాళ్ళు నన్ను కంటికి రెప్పలా కాపాడేవు. ఇప్పుడు ఈ కిరాతకుడు నన్ను సర్వనాశనం చేస్తుంటే, దిక్కూమొక్కూ లేకుండా నీ మనవరాలు ఏడుస్తూంటే, రక్షించేవారులేక గుండె బద్దలయేలా గిలగిల కొట్టుకుంటూంటే చూస్తూ ఊరుకున్నావా తాతయ్యా ?

తాతయ్య : (కళ్ళు విప్పి, రాధ చెయ్యి పట్టుకుని) లేదమ్మా లేదు. నేను ఉన్నాను; బతికే ఉన్నాను !

రాజు : (తెల్లబోయి) ఏం డాక్టర్ ! ఏమిటి ? విషప్రయోగం చేశానన్నావ్. నాడి చూసి రోగి ప్రాణం పోయిందని అబద్ధమాడేవ్. ఎంత నాటకం !

డాక్టరు : ఇంట్లో అద్దెకు దిగుదామని ప్రవేశించి, అమ్మాయిని అవమాన పరచి, యజమానినే హత్య చేద్దామని ప్రయత్నించావ్. నీది మాత్రం ఎంత నాటకం

రాధ : ఇంతసేపు ఇక్కడ ఇంతగా గొడవ జరుగుతూ ఉంటే కళ్ళు మూసుకుని కాళ్ళూ చేతులూ కదల్చకుండా కూచున్నావే తాతయ్యా ! నువ్వు మాత్రం ఆడింది ఎంత నాటకం !

రామం : డాక్టర్ ! ఇంత మంచివారై ఉండి ఆగర్భ శత్రువులా మమ్మల్ని హడలగొట్టేరే - మీరేం తక్కువ తిన్నారా ? ఎంత నాటకం !

రాధ : కాని, తాతయ్యా.... ఎంత బాధపడ్డాను ! ఎన్ని పరీక్షలకు గురి అయాను ! ఇంత అదృష్టవంతురాల్ననీ, ఇదిలా సుఖాంతమౌతుందనీ కలలోకూడా అనుకోలేదు. నే నెంత పుణ్యం చేసుకున్నాను ! మా తాతయ్య బతికే ఉన్నాడు ! బతికే ఉన్నాడు !! కాని, నన్నింత అల్లరి పెట్టడానికి నీకు మనసెలా ఒప్పింది తాతయ్యా ?

తాత : నన్నిలా అల్లరిపెట్టడానికి నీ మనసు మాత్రం ఎలా ఒప్పింది చిట్టీ ! నిజంగా పెద్దవాళ్ళు పిల్లల క్షేమం కోరేవారు ఉంటారా వెర్రి తల్లీ ! ఈ కాలపు నిజానిజాలు తెలుసుకోడానికి పెద్దవాళ్ళే ఎన్ని నాటకాలైనా ఆడాలి మరి ! ఏమైతేనేం, ఆఖరికి యోగ్యుడికే మనసిచ్చావ్. అభినందనలయ్యా రామారావ్ !

రామం : మీకు నా మీదగల సద్భావానికి కృతజ్ఞుణ్ణి తాతయ్యా !

తాత : ఉన్న రోగం ఒకటేకాక మనవరాలి పెళ్ళి సమస్య తీరక నేనెంత ఖేదపడ్డానో ఆ భగవంతుడికే ఎరుక. చస్తే బాగుణ్ణు అనిపించేది. చచ్చినట్టు నటిస్తే బాగుణ్ణు అని ఆఖరి కనిపించింది. అలాగే చేశాను. అందరి తత్వమూ బయటపడిపోయింది.

రాధ : కాని నాకో సందేహం ఉండిపోయింది తాతయ్యా !

తాత : ఏమిటి చిట్టీ అది ?

రాధ : ఇంత గుండె జబ్బు వాడివి, రోజుకి ఎన్నోసార్లు డాక్టరు చేత పరీక్ష చేయించుకునే వాడివి, అలాంటిది ఇంకొకర్ని పరీక్ష చేసేటంత గుండె ధైర్యం నీ కెక్కణ్ణుంచి వచ్చిందీ ?

తాత : డాక్టరువి మళ్ళీ, చెప్పకూడదూ ?

రాధ : చెప్పండీ....

డాక్టరు : ఆయనకు గల ఆయాసమంతా దేనిగురించి అనుకున్నావ్. ఇంత బాధ ఎందు కనుభవించా రనుకున్నావ్, రాధమ్మా, నీ పెళ్ళి గురించి కదూ, అన్నివిధాలా యోగ్యుడైనవాడితో నీ పెళ్ళి నిశ్చయమైందని ఎప్పుడైతే విన్నారో ఆయన జబ్బంతా, మానసికంగా నిమిషాలమీద మటు మాయమై పోయింది. మనశ్శాంతిని మించిన మంచి మందుందా రాధమ్మా ?

తాత : కాని, ఎంత ద్రోహం తలపెట్టేవ్ రాజా నువ్వూ ! ఇంట్లో వాళ్ళకి డబ్బు ఆశ చూపించి నన్నే తుద ముట్టించాలని చూశావ్. డాక్టరు మంచివాడవ బట్టి సరిపోయింది గాని నాలుగు పెళ్ళిళ్ళు చేద్దామని సిద్ధ పడ్డావే, ముందుగా జరిగేది నీ పెళ్ళే గదా !

రాజు : నా పెళ్ళా ?

తాత : కాదామరి ? నన్ను చంపిద్దామని కుట్ర చేశావుగా ?

రాజు : నువ్వు చచ్చి పోలేదుగా ?

తాత : అందుకని నీ హత్యాప్రయత్నం మాసిపోలేదుగా ? అది కూడా ఏమంత తక్కువరకం నేరం కాదుగా ?

రాజు : అయితే, దానికి సాక్ష్యం ఏమీ లేదుగా ?

తాత : ఉందిగా. ఏదీ డాక్టర్ !

డాక్టరు : ఇదిగో.... అనుకున్న ప్రకారం అన్నీ జరుగుతే, నీకు లభించబోయే ఆస్తిలో పాతిక వేల రూపాయలు నాకు ఇస్తానని రాసిచ్చావు. అప్పుడే మరచిపోయావా, రాజూ ?

(కాగితం మడత చూపిస్తాడు)

రాజు : ఆఖరికి అందరూ కలసి నన్నే మోసం చేస్తారా ?

రాధ : లేకపోతే ? అందరూ నీలాంటి దుర్మార్గులే ఉంటారను కున్నావా ? అన్నట్టు రాము దెక్కడికి వెళ్ళిపోయాడో.... తెలుస్తే వాడెంత సంబరపడునో !

[తెరలో కారు హారన్ మోగుతుంది. రా ుడు వస్తాడు.]

రాధ : తాతయ్య బతికే ఉన్నాడ్రా రాముడూ !

రాము : రామభక్తునికి ఆ సంగతి వేరే చెప్పాలా ిట్టి తల్లీ !

రాజు : అయితే, నువ్వుకూడా నన్ను నమ్మించ మోసం చేశావా రాముడూ ?

రాము : లేదు బాబూ ! పక్కనుండి నేనూ అ వింటున్నాను. అన్ని ఏర్పాట్లూ సిద్ధమైపోయాయి. రా మ్మను తీసుకు రండి.

రాధ : (తెల్లబోయి) అయితే, నువ్వింకా ాజు వక్షమేనా రాముడూ ?

రాము : ఎవరు రాజు ? ఎవరు బంటు ? అంతా ాయ.

రాజు : (రాముడి భుజం తట్టి) భేష్‌రా రాముడు ! ఒక్క మాట మీద నిలబడి అందరికీ బుద్ధి చెప్పేవ్. నువ్వొక్కడివీ నాకు చాలు. ఎందరైన్నా జయించగల .

రామం : ఒకరైనా ఇటువచ్చి నా తాళ్ళు ముందు ప్పరేం ? చచ్చి పోయినవాళ్ళు బతికి వస్తున్నారు. పో నవాళ్ళు వస్తున్నారు. చిక్కుల్లో ఉన్నవాళ్ళు బ టపడుతున్నారు. ఎవరి గొడవ వాళ్ళదేగాని నా చేతుల కాళ్ళూ కట్లు విప్పేవారు కనుపించరే !

రాధ : తాతయ్య బతికిన సంబరంలో పడి, న న్న నేనే మరచి పోయాను. నన్ను క్షమించు రామం ! ప్పుడే నీ కట్లు విప్పేస్తా.

[రాజు ముందుకి అడుగువేసి చెయ్యి ంగా పెడతాడు. జేబులోంచి పిస్టలు పైకి తీస్తాడు.]

రాజు : రాధా ! అక్కడే ఆగు. అందరూ చేతు పైకి ఎత్తండి.

రాము : ఉత్తినే అలా ఎత్తేస్తే కాదు. నమస్కా ం చేసుకోండి.

రాజు : ఊఁ రాముడు చెప్పినట్టు అందరూ చె ండి (చేస్తారు) (ఎడంచేత్తో తనని చూపించుకుని) ఇది ధావమానాలతో కుతకుత ఉడుకుతున్న గుండె. ( చేతిని ఊపి) ఇందులో ఉన్నది బయటకెప్పుడూ వద్దా అని తహతహ లాడుతున్న గుండు. ఇప్పుడే రాధను కెళ్ళి చిత్రవధ చేస్తాను. ఎవరేం చేస్తారో చూస్తాను. ధా. బయటకు నడుస్తావా, పేల్చెయ్యనా ?

రాధ : పేల్చెయ్యి. అంతకన్న ఏం చెయ్యగల ?

రాజు : ఒరే ముసలి పీనుగ! వెంటనే వెళ్ళమ నీ మనవరాలికి చెబుతావా ? నిన్ను నిజంగా శవం చే య్య మన్నావా ? ఏం డాక్టర్ ? నమ్మించినట్టు నటించి నన్నే మోసం చేద్దామని చూస్తావేం ?

రాధ : ఒరే రాముడూ! నిన్ను బతిమాలుకుంట ్నను. ఆస్తంతా నీకే రాసి యిచ్చేస్తాడు తాతయ్య. మన ్న అన్యాయం చేస్తావా ?

రాము : ఈ రామదాసు మాట్లాడితే యజమాను మార్చేరకం కాదు తల్లీ !

రామం : ఆఖరికి ఎలాంటివాడివి ఎలా మారిపో వురా రాముడూ:

రాము : రాజుబాబూ ! మీరింకా ఎందుకాలస్యం చేస్తారు ? ఇక్కడున్న అందరిలోనూ మీకు ముఖ్యమైన శత్రువు ఈ రామా రావు కదా? మొదట ఈయన్ని కాల్చి పారెయ్యడం అన్ని విధాలా మంచిది కదా !

తాత : నీ కాళ్ళు పట్టుకుంటాను. అంత ఘోరం చెయ్యకు.

రాము : కన్యనిచ్చి పెళ్ళి చేసేటప్పుడు ఎలాగా ఆయన కాళ్ళు పట్టుకుని కడక్క తప్పదు. ఇప్పట్నుంచి ఎందుకు ? రాజు బాబూ, కానియ్యండి, కానియ్యండి.... ఊఁ

రాధ : కావలిస్తే నన్ను చిత్రవధ చెయ్యి! రామం నేమీచెయ్యకు.

రాము : ఇంకా చూస్తారేం, టీడీముక్కలాగ కాల్చి పారెయ్యక ?

[రాజు అట్నుంచి ఇటు తిరుగుతాడు. సమయం కనిపెట్టి వెనకనించి పిస్తోలు లాగేసుకుంటాడు]

చేతులెత్తు రాజుబాబూ ! దండంపెట్టు మూడుసార్లు. (ఒక కుర్చీలోకి పిస్తోలు చూపించి. తీసుకెళ్ళి, డాక్టరు సహాయంతో ఆ కుర్చీకి ఘట్టిగా బంధిస్తాడు)

రాధ : రాముడూ, ఈ పని నువ్వే చేశావట్రా ఎంత తెలివిరా నీది !

డాక్టరు : చేతులకి తాళ్ళు కట్టలేదేం ?

రాము : ఉండండి. వాటితో పనుంది. రాజు బాబూ ! నమ్మకద్రోహం అంటే ఏమిటో మీ దగ్గరే నేర్చుకున్నాను. గురుదక్షిణ ఏదో ఒకటి ఇవ్వాలిగదా ! ఇదిగో, ఈ పిస్తోలు ఉంచుకోండి. (ఇచ్చేస్తాడు)

తాత : అదేమిటి నీకేమైనా మతిపోయిందా ?

రాము : రామ బంటుని. అంత సుళువుగా మతిపోతుందా ?

ఆ పిస్తోలు అవసరం అయిపోయింది. ఇంక అదెందుకూ! ఇంటికి మునలిది ని వయ్యారంలాగ అందులో ఇప్పుడేం పవరు లేదు. గుళ్ళు లేవుగా ! ఈ కోరలు తీసిన పాముకే ఇదిప్పుడు తగిన కానుక, ఆడుకో అన్నా, వరహాల రాజా ! (రాజు దాన్ని కోపంగా విసిరేస్తాడు. రాధ తొందర తొందరగా రామం కట్లు విప్పేస్తుంది)

రాధ : (అతని చేతులు పట్టుకుని) నాకోసం ఎంత కష్టపడ్డావు రామం !

రామం : నువ్వు పడ్డ ఆ ోకనకన్నానా రాధా ?

తాత : మనమందరం కలిసి ముందు రాముడికి కృతజ్ఞత చెప్పుకోవాలి. (రాముడి చేతులు పట్టుకుని) నీ మేలు మరిచిపోలేంరా !

రామం : తప్పు అంచనా వేసుకున్నాం. నీ దెంత గొప్ప హృదయంరా !

రాధ : అబ్బ ! ఇవాళ ఎంత చిత్రమైన రోజు ! ఎన్ని నాటకాలు చూశాం ! ఎంత అలసిపోయాం !

డాక్టరు : (ట్రేలో కాఫీలు తెచ్చి) అందుకనే కాఫీలు తెచ్చేను. తలోటీ తాగి కాస్సేపు విశ్రాంతి తీసుకోండి. వెంకట్రవణ మూర్తి కోవెలకి బయలుదేరాలి మళ్ళీ.... వేళలేదు !

తాత : రాధిక, రామారావుకీ జరగబోయే పెళ్ళి ముందుగా ఇది కాఫీ పార్టీ అన్నమాట. (తలో టీ ఇ... ను)

రామం : నువ్వున్నూడా ఒక గ్లాసు తీసుకో రా..., చాలా అలసి పోయావ్. ఊఁ తీసుకో....చేతులు ...కే ఉన్నాయిగా? మొహమాట పడకు.

రాజు : ఛ. నాకేం వద్దు.

రాము : నిజమే. నీ స్థితిలో ఉంటే నేను ...ను. మంచిపని చేశావ్.

రాజు : ఎంత గొంతుకోసినా, ఉన్నమాట అన్నా... అంతేచాలు. ఇంత అవమానం భరించాక చచ్చేం, ...కేం?

రాము : అవును సుమా, మరచేపోయాను. ఎ...డికో వెళ్ళడ మెందుకు, నరలోక దర్శని నా దగ్గరే ...దిగా? [మొల్లోని పొట్లంలో తెల్లని గుండ కాఫీలో క...పుతాడు) ఇంద ఆత్మహత్య చేసుకుని అఘోరించి, ఆ...దించు.

రాజు : ఛీ. ఫో....నాకేం అక్ఖర్లేదు.

రాము : అలాకాదు, మా అమ్మవికదూ, నా బా... కదూ? ఒక్క చిటికె. ఒక్కగుటక. రంభ ఒళ్ళో మ... కళ్ళు తెరుస్తావ్.

రాజు : (కోపంగా) ఇక్కణ్ణుంచి పోతావా, పో...?

రాము : సరేలే! నీకంత యిష్టంలేనప్పుడు నేనేం చెయ్యను! అందరికీ పెళ్ళి చేద్దామని చూశావు. కాస్సేపట్లో పోలీసు ఆఫీసరే వచ్చి, నిన్ను పాణిగ్రహణం చేసుకునే సందర్భంలో కంకణధారణ చేస్తాడు. కాని నీ స్థితిచూస్తే నేనే దుఃఖం భరించలేకుండా ఉన్నాను. రామసేవకుడు ఒకరి దుఃఖం చూడగలడా? ఇంకెందుకు నా జన్మ!

[గుండ కలిపిన కాఫీ గడగడా తాగి నేలమీద పడిపోతాడు]

రాధ : అయ్యయ్యో, సుఖాంత మనుకొన్న ఈ నాటకంలో చివరి కెంత దారుణం!

రాము : (వెంటనే లేచి) కాస్త గ్లూకోసుగుండ కాఫీలో ఎక్కువై మత్తుమీద అలాపడిపోయాను, చిట్టితల్లీ! అంతే.

రాధ : అయితే, ఇంతసేపూ నీ మొల్లో ఉన్నది. గ్లూకోసు గుండా? విషం. విషం అని బెదిరించావ్, ఎంతనాటకం!

తాత : పదండి, పదండి, సుముహూర్తం దాటి పోయేను.

రాము : ఉండండి. ఉండండి, పిట్ట చెయిజారి పోయేను.

[రాముడు రాజు చేతులు కట్టేస్తుండగా]

[తెర]

***


దీపావళికివే మా శుభాకాంక్షలు




ది ఓరియంటల్ కార్బోనిక్ యాసిడ్ గ్యాసు యిండస్ట్రి

కొప్పరావూరు. (గుంటూరు జిల్లా)

(మంచి రుచి ఘాటు గల సోడా గ్యాసు తయారుచేయు సంస్థ)

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:

ది ఓరియంటల్ ఫొటోగ్రాఫిక్ అండ్ మెడికల్ స్టోర్సు,

పార్కు రోడ్ :: విజయవాడ-1. ఫోన్: నెం. 5628

బ్రాంచి:

ది ఓ. పి అండ్ సి. స్టోర్సు,

బస్ స్టాండ్ వద్ద :: గుంటూరు. ఫోన్: నెం. 531